# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 101 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 9 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## 16 నుంచి తిరుప్పావై ప్రవచనాలు

**తిరుమల, డిసెంబర్ 8(నమస్తే ఉదయం)**

పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 233 కేంద్రాల్లో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రముఖ పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు.ఇందులో భాగంగా తిరుపతితో పాటు ఆంధ్రప్రదేశ్‌లో 76, తెలంగాణలో 57, తమిళనాడులో 73, కర్ణాటకలో 21, పాండిచ్చేరిలో 4, న్యూఢిల్లీ, ఒడిశాలో ఒకొక్క కేంద్రంలో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించనున్నామని ప్రాజెక్టు అధికారులు వివరించారు. సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాలలో తిరుప్పావై శాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వెల్లడించారు.

## నెట్ జీరో స్టాల్‌కు భారీగా
# స్వదేశీ విదేశీ సందర్శకుల తాకిడి




**హైదరాబాద్, డిసెంబర్ 8(నమస్తే ఉదయం)**

తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ లో భాగంగా ఎక్స్పోలో ఏర్పాటుచేసిన నెట్ జీరో స్టాల్ కు విశేష ఆదరణ లభిస్తుంది. ఈ స్టాల్ లో ఎలక్ట్రిసిటీ వెహికల్, వేస్ట్ టు ఎనర్జీ, విండ్ పవర్, పంప్డ్ స్టోరేజ్ పవర్ జనరేషన్, బి ఈ ఎస్ ఎస్, సోలార్ ప్యానల్స్ విధానంలో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను ఏర్పాటు చేశారు.వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, విదేశీ ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు స్టాల్ ను సందర్శించి అక్కడ ప్రదర్శిస్తున్న నమూనాలను నిశితంగా పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను ప్రదర్శించడం వలన ఈ స్టాల్ అత్యధిక సందర్శకులను ఆకర్షించింది. పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ పనితీరుకు సంబంధించి రియల్ టైం లో ప్రదర్శించడాన్ని పలువురు అభినందించారు. విధిగా దీని గురించి అడిగి తెలుసుకున్నారు.పర్యావరణం, గ్రీన్ ఎనర్జీ పై అవగాహన కల్పించడం గురించి నెట్ జీరో క్విజ్ సాఫ్ట్వేర్ కూడా రూపొందించారు. పలువురు సందర్శకులు ఎంతో ఉత్సాహంగా ఈ క్విజ్ లో పాల్గొని నెట్ జీరో సర్టిఫికెట్ ను పొందారు. టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్ ఫరూఖి , డైరెక్టర్ లు డాక్టర్ నరసింహులు, శివాజీ, ఆర్ఆర్ జోన్ సి ఈ పాండ్యా నాయక్, తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి రత్నాకర్ రావు, ఇతర అధికారులు సందర్శకులకు ఈ నమూనాల గురించి వివరించారు.







## తెలంగాణ అభివృద్ధి కోసం
# క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో పాల్గొన్న దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు
### క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 8(నమస్తే ఉదయం)**

'తెలంగాణ రైజింగ్' పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమిట్ 2025 ప్రారంభమైంది. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సమిట్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, రామోజీ గ్రూప్ సీఎండీ కిరణ్, వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాల విస్తీర్ణంలో ఈ సదస్సు జరుగుతోంది. సోమ, మంగళవారాల్లో ఇది కొనసాగనుంది. 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటాం : కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేది తమ

..మిగతా 2లో

## 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'
# మొదటిరోజు రూ.1.88 లక్షల కోట్ల ఒప్పందాలు

### డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులు
### డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75 వేల కోట్ల పెట్టుబడులు
### ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్ల పెట్టుబడులు

**హైదరాబాద్, డిసెంబర్ 8(నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' మొదటి రోజున భారీగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయి. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, ఫ్యూచర్ సిటీలో జరిగిన ఈ సదస్సులో వివిధ కంపెనీలతో రూ. 1.88 లక్షల కోట్ల మేర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో ఆయా కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. డీప్ టెక్నాలజీ రంగంలో రూ. 75 వేల కోట్లు, గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ. 27 వేల కోట్లు, పునరుత్పాదక రంగంలో రూ. 39,700 కోట్లు, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ. 19,350 కోట్లు, ఏవియేషన్ రంగంలో జీఎంఆర్ గ్రూపుతో రూ. 15 వేల కోట్లు, తయారీ రంగంలో రూ. 13,500 కోట్లు, ఉక్కు రంగంలో రూ. 7 వేల కోట్లు, టెక్స్‌టైల్స్ రంగంలో రూ. 4 వేల కోట్ల మేర ఒప్పందాలు కుదిరినట్లు ప్రభుత్వం వెల్లడించింది.



## దేశ ఐక్యతకు చిహ్నం
# 'వందేమాతరం'

### వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో చర్చ
### లోక్‌సభలో చర్చను ప్రారంభించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 8(నమస్తే ఉదయం)**

వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛ కోసం జపించిన మంత్రం కాదని, భరత మాతను వలసవాద అవశేషాల నుంచి విముక్తి చేయడానికి రూపొందించిన పవిత్ర యుద్ధ నినాదమని ప్రధాని మోదీ అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో మోదీ చర్చ ప్రారంభించిన ఆయన, ఏడాది పొడవునా వందేమాతరం వేడుకలు జరుపుకొంటున్నట్లు వివరించారు. ఇవాళ్టి చర్చలు భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్న ప్రధాని, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తి, ప్రేరణను ఇచ్చిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో మనం భాగం కావడం గర్వకారణమన్నారు.

"జాతీయ గేయం

..మిగతా 2లో

## దేశ ఆర్థిక వ్యవస్థకు హైదరాబాద్
# మూలస్తంభం
### కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 8 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ కేవలం ఒక రాష్ట్రానికి రాజధాని మాత్రమే కాదని, దేశ ఆర్థికవ్యవస్థకు మూలస్తంభం అని కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'లో ఆయన మాట్లాడుతూ.. ఐటీహబ్, ఇన్నోవేషన్ కారిడార్, ఫార్మా క్యాపిటల్, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా హైదరాబాద్ వర్ధిల్లుతున్నదని తెలిపారు.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని మరింత పెంచేందుకు మనమంతా కలిసికట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలు, స్టార్టప్‌ల ఏర్పాటు, టాలెంట్, అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రాలు పోటీపడాలని సూచించారు. రాష్ట్రాల మధ్య పోటీతోనే సంస్కరణలకు వీలవుతుందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ దేశంలోనే నాలుగో ఆర్థికవ్యవస్థగా ఉన్నదని గుర్తుచేశారు.



### గ్రీన్, క్లీన్ మొబిలిటీ మా లక్ష్యం
### ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్నిపెంచుతాం : పొన్నం ప్రభాకర్

గ్రీన్ అండ్ క్లీన్ మొబిలిటీ ద్వారా తెలంగాణను పర్యావరణహితమైన, ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

..మిగతా 2లో



# గోబెల్స్ సమ్మిట్..

### చిత్తశుద్ధి లేని శివపూజలా 2047 డాక్యుమెంట్
### మాజీ మంత్రి హరీశ్‌రావు
### సమ్మిట్ నిర్వహిస్తున్న భూమి ఎక్కడిదో చెప్పండి!
### ఆ భూ సేకరణలో ఈ సీఎం చెమట చుక్కైనా ఉన్నదా?
### రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే
### బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ ధ్వజం

2లో.

# గోబెల్స్ సమ్మిట్..

**చిత్తశుద్ధి లేని శివపూజలా 2047 డాక్యుమెంట్**

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**సమ్మిట్ నిర్వహిస్తున్న భూమి ఎక్కడిదో చెప్పండి!**

**ఆ భూ సేకరణలో ఈ సీఎం చెమట చుక్కైనా ఉన్నదా?**

**రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే**

**బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ ధ్వజం**

హైదరాబాద్, డిసెంబర్ 8(నమస్తే ఉదయం) : సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్నది గ్లోబల్ సమ్మిట్ కాదని, అది గోబెల్ సమ్మిట్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు దెప్పిపొడిచారు. 2047 డాక్యుమెంట్ సైతం చిత్తశుద్ధి లేని శివపూజలాంటిందని ఎద్దేవా చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో హరీశ్ మాట్లాడారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్న భూమి ఎక్కడిదని ప్రశ్నించారు. ఒక ఫార్మా హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దాలని, లక్షలాది మంది తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే కాంక్షతో 13వేల ఎకరాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం సేకరించిందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టాలని కష్టపడి చేశామని వివరించారు.కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ భూమిని కమీషన్ల కోసం పప్పుబెల్లాలుగా పంచిపెడుతున్నదని నిప్పులు చెరిగారు. 'ఆ భూమి సేకరణలో నీ ఒక్క చెమట చుక్క ఉన్నదా? ఆలోచన ఉన్నదా? గ్లోబల్ సమ్మిట్ పెట్టి గోబెల్స్ మాట్లాడినట్టు చేస్తున్నవ్.. దావోస్ కథ ఏమైంది. డొల్ల



కంపెనీలతో ఎంవోయూ లు చేసుకున్నవ్. ఒక్క కంపెనీ రాలే. ఉద్యో గం రాలే. అంతా ఏమైందో తెలుసు. 2047 డాక్యుమెంట్ కూడా అంతే. గ్లోబల్ సమ్మి ట్ గురించి వివరంగా మరోసారి మాట్లాడుతా' అని వెల్లడించారు. 'ప్రాంతేతరులు ద్రోహం చేస్తే పొలిమేరలకు తరిమికొడుతం.. ప్రాంతంవాడే ద్రో హం చేస్తే పాతర పెడుతం' అన్న కాళోజీ మాటలు రేవంత్‌రెడ్డికి వర్తిస్తాయని నిప్పు లు చెరిగారు. రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉన్నదని హరీశ్‌రావు హెచ్చరించారు.



# దేశ ఐక్యతకు చిహ్నం 'వందేమాతరం'

**మొదటి పేజీ తరువాయి...**

వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఏడాది పొడవునా వేడుకలు జరుపుకొంటున్నాం. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో భారతీయుల గళం. ఈ చర్చలో పాల్గొనడం నాకు గర్వకారణం. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో ప్రేరణ కలిగించింది. వందేమాతరాన్ని వికసిత్ భారత్‌కు సంకల్పంగా తీసుకున్నాం. 1857 తర్వాత స్వాతంత్ర్య సమరయోధులపై ఒత్తిడి పెంచారు. ఒత్తిడి పెరిగినా వెనక్కి తగ్గకుండా వందేమాతరం రచించారు. స్వాతంత్ర్య ఉద్యమ ప్రతి సమయంలో వందేమాతరం వినిపించింది. దేశ ఐక్యతకు చిహ్నంగా వందేమాతరం నిలిచింది. దేశాన్ని అనేక ముక్కలు చేసేందుకు ఆంగ్లేయులు శతవిధాలా ప్రయత్నించారు. భారత్ అనేక ముక్కలు కాకుండా వందేమాతర నినాదం సాయం చేసింది. వందేమాతర

## దేశ ఆర్థిక వ్యవస్థకు హైదరాబాద్

# మూలస్తంభం

**మొదటి పేజీ తరువాయి...**

స్పష్టం చేశారు. సోమవారం ఆయన గ్లోబల్ సమ్మిట్‌లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచుతామని తెలిపారు. తెలంగాణలో ప్రజారోగ్యం, ఆర్థిక వృద్ధి, ఇంధన భద్రత, పట్టణ నివాసయోగ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని చెప్పారు. 2047 నాటికి తెలంగాణ జీరో-ఎమిషన్ మొబిలిటీలో దిక్సూచిగా ఎదగాలని ఆశిస్తున్నదని, ఆ క్రమంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ రుసుములో 100% మినహాయింపు ఇస్తున్నామని వివరించారు. 2023 డిసెంబర్-2025 నవంబర్ మధ్యకాలంలో 1,59,304 ఈవీలకు రూ. 806.85 కోట్ల పన్ను రాయితీలు ఇచ్చామని, దీంతో ఈవీల వ్యాప్తి 1.39% పెరిగిందని వెల్లడించారు. రాష్ట్రంలో 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ (ఏటీఎస్)లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.



## కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

**కేపీహెచ్‌బీ 5వ ఫేజ్ నూతన కార్యవర్గానికి గాదె శివ అభినందనలు**

**బండి రమేష్ సారథ్యంలో అభివృద్ధికి హామీ**

**త్వరలో ఇన్‌చార్జిని కలవనున్న కమిటీ సభ్యులు**

కూకట్‌పల్లి, డిసెంబర్ 8 (నమస్తే ఉదయం)

కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ అన్నారు. కేపీహెచ్‌బీ 5వ ఫేజ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మినేని వికాస్, జనరల్ సెక్రటరీ డి.వి.ఎస్ రాజు, అసోసియేషన్ సలహాదారు వి.వి రావులను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా గాదె శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ సూచనలతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దీనిపై స్పందించిన అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బండి రమేష్ సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే అసోసియేషన్ కమిటీ సభ్యులంతా బండి రమేష్‌ను కలవనున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



లక్ష్మి ఎంక్లేవ్ లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రాజ్ రాజితేంద్రనాథ్

## మచ్చ బొల్లారం డివిజన్‌ను ఉత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దుతా: రాజ్ జితేంద్రనాథ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 08 ( నమస్తే ఉదయం ):- సోమవారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ లక్ష్మీ ఎంక్లేవ్ ఎక్స్టెన్షన్ లో 25 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ ను ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. గత పది సంవత్సరాలుగా మచ్చ బొల్లారం డివిజన్ లో మైనంపల్లి హనుమంతరావు సహకారంతో దాదాపు 500 కోట్ల రూపాయల వ్యయంతో పనులు పూర్తి చేశామని చెప్పారు. అలాగే పెండింగ్లో ఉన్న మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఆయన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు జనార్దన్, శివ కుమార్, రామలింగారెడ్డి, ఆంజనేయులు, ప్రసాద్ , సంతోష్, శ్రీనివాస్, కృష్ణ%స్త్ర% , ఉమామహేశ్వరి, పల్లవి, లలిత తో పాటు కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, లడ్డు, వెంకట్ గౌడ్, దేవేందర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

## డివిజన్ లో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా: శాంతి శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 08 ( నమస్తే ఉదయం ):- సోమవారం అల్వాల్ సర్కిల్ లో జరిగిన ప్రజావాణిలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్వాల్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ముఖ్యంగా తన పరిధిలోని ధోబి ఘాట్ లో బోర్వెల్ చెడిపోవడంతో వారికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సమస్యపై మూలకున్న సమస్యలపై పలుమార్లు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. లయోలా కాలేజీకి వెళ్లే దారిలో సాయిబాబా నగర్ కమాన్ వద్ద ఎన్నో రోజులుగా డ్రైనేజ్ వ్యవస్థ పాడయిందన్నారు. దీనివలన బాటసారులు ఇబ్బంది పడుతున్నారని వినతిపత్రం ద్వారా వెల్లడించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణ, సాజిద్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయి

**బాలానగర్ లో ఉన్న పీహెచ్సీ ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేవు**

**తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి ప్రజల మీద రుద్దితే ఊరుకోం**

**బీసీలకు మొదటి ద్రోహి బిజెపి రెండవ ద్రోహి కాంగ్రెస్**

**ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం లో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత నేడు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. మొదటగా వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బాలానగర్ లోని పీహెచ్సీ ఆసుపత్రిని సందర్శించి అక్కడ వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సరైన సదుపాయాలు లేకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉందని అదేవిధంగా సొంత భవనంతో పాటు అధునాతన పరికరాలు ఎంతైనా అవసరం ఉందని అన్నారు. కెపిహెచ్బి లోని రమ్య గ్రౌండ్స్ వద్ద ఉన్న పాఠశాల పనులను పరిశీలించారు. గతంలో నిర్మాణం ప్రారంభమైన మధ్యలోనే ఆగిపోవడంతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులు ఎంఐజి నివాసాల మధ్య ఉన్న మద్యం దుకాణాల పైన ఫిర్యాదు చేయడంతో పాటు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి జరిగింది అని అనుకున్నానే కానీ ఇక్కడ ఎక్కడ చూసినా సమస్యలే తాండవిస్తున్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చేసింది ఏమీ లేదని పేదల సమస్యలు పరిష్కారమే కాలేదని అన్నారు. ప్రస్తుతం పార్టీలో జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ఎమ్మెల్యేలు అందరూ బంగారు తెలంగాణ టీం వారిని వీరందరూ కలిసి ఉద్యమం చేసి పార్టీలో కొనసాగుతున్న వారిని అనగదొక్కి పైకి వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాలను తొలగించి వాటిని మరల గాంధీ భవానికే పంపిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ తల్లిని తెలంగాణ తల్లిగా చిత్రీకరిస్తూ ప్రజలకు పైన రుద్దే ప్రయత్నం చేస్తున్నారని వీటిని తప్పనిసరిగా మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## అయ్యప్పమాలదారునిపై వ్యక్తి దాడిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అయ్యప్ప మాలదారులు డిమాండ్.**



రాజేంద్రనగర్,డిసెంబర్08(నమస్తే ఉదయం)అయ్యప్ప మాలధారునిపై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం...దుర్గానగర్ చౌరస్తాలో అయ్యప్ప స్వామి మాలధరించిన దీపక్ అనే యువకునిపై ఓ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. దీంతో దీపక్ స్వామి మైలార్ దేవ్ పల్లి పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్

**మొదటి పేజీ తరువాయి...**

ఆశయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకున్నదని గుర్తు చేశారు. జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది తమ ఆశయమని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు ఆహ్వానిస్తున్నామని, లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం తమకుందని, అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటామని వివరించారు.

సోనియా, మన్మోహన్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైందని, తెలంగాణ దేశంలోనే కొత్త రాష్ట్రమని అన్నారు. అన్ని రంగాల నిపుణులు వచ్చినందుకు చాలా సంతోషమని తెలిపారు. దేశజనాభాలో 2.9 శాతమే ఉన్నా 5 శాతం ఆదాయం ఇస్తున్నామని, ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించామని, 3 జోన్లను సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించామని, క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నామని తెలిపారు. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకెళ్తున్నామని, గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని అన్నారు. తెలంగాణలో గ్వాంగ్‌డాంగ్ నమూనా అమలు చేయదలిచామని, చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ తమకు ఆదర్శమని వివరించారు."దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారు. మేం కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నాం. ఇందుకు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందాం. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. దేశజనాభాలో 2.9 శాతమే ఉన్నా 5 శాతం ఆదాయం ఇస్తున్నాం. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. 3 జోన్లను సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం."- రేవంత్ రెడ్డి, సీఎం2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది లక్ష్యం : వికసిత్ భారత్ దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకుని తెలంగాణ ముందుకెళ్తోందని అన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది లక్ష్యమన్న గవర్నర్, మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. "వికసిత్ భారత్ దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోంది. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చాం. విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు చేపట్టాం."- జిష్ణుదేవ్ వర్మ, గవర్నర్

## గ్లోబల్ స్థాయిలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత సీఎం కే దక్కుతుంది

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచింది**

**టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం**

కూకట్ పల్లి, డిసెంబర్ 8 (నమస్తే ఉదయం) తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచింది. తెలంగాణ రైసింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ ప్రారంభించారు. ఈ సమ్మిట్‌కు మొత్తం 44 దేశాల నుండి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవడంతో తెలంగాణ గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతోంది. ఈ సందర్భంగా వ్యాపారవేత్త డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ " ఈ మహత్తర అంతర్జాతీయ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కడం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, అత్యున్నత స్థాయి ప్రమాణాలతో నిర్వహించబడటం ప్రశంసనీయం. ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ ప్రగతికి ఓ శక్తివంతమైన వేదికగా నిలుస్తుంది " అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి



తీసుకువస్తోంది అన్నారు. రాష్ట్రం ప్రకటించిన " తెలంగాణ రైజింగ్ విజన్ 2047 " లక్ష్యాలను సాకారం చేయడానికి ఈ కార్యక్రమం కీలకమైన పాత్ర పోషించనుందని, ఈ సమ్మిట్ కు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు సినీ ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తెలంగాణ నేరేడ్కో అధ్యక్షులు మేక విజయ్ సాయి, శ్రీధర్ రెడ్డి, చలపతి రావు, సునీల్ చంద్రారెడ్డి, కృష్ణ రెడ్డి, మోడీ బిల్డర్ అశోక్, తెలంగాణ నేరేడ్కో ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రాజేంద్రనగర్

# పాస్టర్స్ ఫ్యామిలీస్ క్రిస్మస్ వేడుకలు



క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కోసం ప్రార్ధనలు చేస్తున్న పోస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు



బైబిల్ సందేశాలను అందచేసిన రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ ను సన్మానిస్తున్న పోస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు

బుద్వేల్ , డిసెంబరు 8 (నమస్తే ఉదయం) : క్రిస్మస్ సంబరాల నిర్వాహణ కోసం ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి , తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్రంలోని ఏడు వేల క్రైస్తవ సంఘాల కు రూ .33 కోట్ల ను కేటాయించారని క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. సోమవారం గండిపేట్ మండలం హైదర్శకోట్ హిమగిరినగర్ లో గల పెనుయేల్ గాస్పెల్ చర్చిలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ పాల్ అధ్యక్షతన జరిగిన రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫ్యామిలీస్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 19, 20 లేదా 22వ తేదీలలో రాష్ట్ర స్థాయి క్రిస్మస్ సంబరాలను నిర్వహించుకునే అవకాశం ఉందని, ఆ వేడుకలలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రిమండలి సభ్యులందరు పాల్గొంటారని, క్రైస్తవులు వేలాదిగా తరలివచ్చి క్రిస్మస్ సంబరాలను విజయవంతం చేయాలన్నారు. పెనుయేల్ గాస్పెల్ చర్చిలో జరిగిన క్రిస్మస్ సంబరాలలో జాషువా గుమ్మళ్ల మినిస్ట్రీస్ వ్యవస్థాపకలు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ల బైబిల్ సం దేశాలను అందజేశారు. క్రీస్తు పుట్టుక ను గురించి గొల్లలకు సువార్తమానం అందినప్పుడు వారు ఎంతో సంతోషించి దేవుని వద్ద నుంచి యేసయ్య జన్మించాడని సందేశం వచ్చిందని ఆ వార్తను అనేక మందికి తెలియజేశారన్నారు. నేడు క్రైస్తవ సంఘాల పాస్టర్లు గా పనిచేస్తున్న ప్రతి సేవకుడు, సేవకురాలు యేసు క్రీస్తు జనన విధానాన్ని ప్రజలకు తెలియజేయడంలో ముందుం డాలన్నారు. యేసయ్య చూపిన మంచి మార్గాన్ని, సత్యమార్గాన్ని ప్రజలకు తెలియజేసి వారిని సన్మార్గంలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా మైనారిటీ సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విజయకుమార్, రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి.స్వర్ణకుమార్, రెవరెండ్ కె నతానియేల్, రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, ఫెలోషిప్ ఉ పాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కోశాధికారి రెవరెండ్ జేపీ పాల్, కార్యదర్శి రెవరెండ్ ఎన్ రవి కుమార్, కమిటీ సభ్యులు రెవరెండ్ సామ్యూల్ రాజు, రెవరెండ్ ఎన్ రాజారాం, రెవరెండ్ డి ఆనంద్ పాల్, రెవరెండ్ కె సురేశ్, రెవరెండ్ జే పాల్ దేవరాజ్, పాస్టరమ్మల కమిటీ అధ్యక్షురాలు సిస్టర్ అనురాధ స్వర్ణకుమార్, ప్రధాన కార్యదర్శి సిస్టర్ స్వర్ణ రాజారాం, కోశాధికారి సిస్టర్ ఫిబే బాబుజీ, క్రైస్తవ సంఘాల నాయకులు మలాకీ రత్నం, ఆర్ శ్రావణ్, అగ్నేస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాస్టర్ల కుటుంబ సభ్యులకు ఫెలోషిప్ తరపున కానుకలను అందజేశారు.



ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి

# ఒక్కసారి కమ్యూనిస్టులకు అవకాశం ఇవ్వండి

### గ్రామ అభివృద్ధి తో పాటు సహజ సంపద ను కాపాడుకుందాం

### కడవెండి సిపిఐ, మిత్రపక్షల సర్పంచ్ అభ్యర్థిజీడీ ఎల్లయ్య

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08(నమస్తే ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామ సిపిఐ, మిత్రపక్షల సర్పంచ్ అభ్యర్థి జీడి ఎల్లయ్య ప్రచారం లో దూసుకుపోతున్నారు. గ్రామం లోని గడపగడపకు వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ ఒకసారి కమ్యూనిస్ట్ లకు అవకాశం ఇస్తే మిత్రపక్ష ల సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తానని, సహజ సంపదను కాపాడుతనని చెప్పుకుంటూ ప్రజల ఆశీస్సులతో ప్రచార హోరు కొనసాగిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నూర్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడగాని సోనర్సయ్య, మాసంపల్లి మహేందర్,పెద్ది రమేష్ గౌడ్, మైనాల మల్లాజీ, జేరిపోతుల కిష్టయ్య, రంగు శీను, పెద్ది యాదగిరి గౌడ్, పెద్ది రంజిత్ కుమార్, పంగ వెంకన్న సిపిఐ నాయకులు పెద్ది యాదగిరి గౌడ్, బెజగం ఎల్లయ్య, ఆర్.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేసేవారికే ఓటెయ్యండి

### గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు కేంద్ర ప్రభుత్వ నిధులే

### చిన్న చింతరేవుల లో బిజెపి సర్పంచ్ అభ్యర్థి రాజేష్ అయ్యా తరపున ప్రచారంలో పాల్గొన్న బిజెపి నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8(నమస్తే ఉదయం)ధరూర్ మండలం చిన్న చింతరేవుల గ్రామంలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి రాజేష్ అయ్యా ఎన్నికల ప్రచారంలో బిజెపి జిల్లా నాయకులు పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా రాజేష్ అయ్యా ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిన్న చింతరేవుల ఓటర్లను బీజేపీ నాయకులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో గ్రామపంచాయతీ అభివృద్ధి నిధులు 100% కేంద్ర ప్రభుత్వ నిధులు అని అన్నారు. ఉచిత రేషన్ బియ్యం నుండి అండర్ డ్రైనేజీ, వీధిలైట్లు వైకుంఠధామాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులె వస్తున్నాయి అని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి రాజేష్ అయ్యా ను గెలిపించి చింతరేవుల గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీమహిళా మోర్చా అధ్యక్షురాలు సమతామధుగౌడ్, మహిళామోర్చా నాయకురాలు అక్కలరమాదేవి, భారతీ వాసు, నరసింహయ్య శెట్టి మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### ఇంటింటికి ఓటరు స్లిప్పుల పంపిణీ

గద్వాల జిల్లా ప్రతినిధి, 8(నమస్తే ఉదయం) ఈనెల 11న జరగనున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఓటరు జాబితాలో పేరున్న వారికి ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే విధంగా ఇంటింటికివెళ్లి ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రతి ఒక్కరూ ఓటు వేయడానికి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఓటరు సమాచార స్లిప్పులలో ఓటరు పేరు పోలింగ్ కేంద్రం నంబర్ పోలింగ్ ఉన్న ప్రదేశం పోలింగ్ తేదీ , సమయం తెలియజేస్తూ బి ఎల్ ఓ ల ద్వారా ఇంటింటికీ వెళ్లి స్లిప్పులను పంపిణీ చేస్తున్నారు. ఈ స్లిప్పులు బి ఎల్ ఓ ఇతరుల ద్వారా పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టంగా ఆదేశాలు రిటర్నింగ్ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో..అర్ఓల అధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం సాఫీగా సాగుతున్నది. ఈనెల 11న గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు మండలాల పరిధిలో మొత్తం 91 గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి.



## ఎన్నికల ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

### హాస్టల్ పరిసరాలు పరిశుభ్రం గా ఉండాలి

### విద్యార్థులకు ఇబ్బందులు కలగద్దు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08(నమస్తే ఉదయం): ఎన్నికల నిర్వహణ కు సంబందించిన ప్రతీ ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల సంఘ నియమ నిబంధన లకు అనుగుణంగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జిల్లా లోని దేవరొప్పుల, కొడకండ్ల, పాలకూర్తి మండలాల లో సోమవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు.ఆయా ఎంపీడీఓ కార్యాలయలను సందర్శించి నామినేషన్ స్క్రూట్ ని ప్రక్రియను పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబంధనకు లోబడి స్క్రూట్ ని ప్రక్రియ జరగాలన్నారు.ఎన్నికల విధులను నిర్వర్తించే అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమాలని తెలుసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన హ్యాండ్ బుక్ ను అందరికి ఇవ్వాలన్నారు.స్ట్రాంగ్ రూమ్, సీసీ కెమెరా ల ఏర్పాటు గురించి పలు సూచనలను ఇచ్చారు.కొడకండ్ల మండలం లోనిఎస్సి బాలుర, బాలికల హాస్టల్ ని ఆకస్మికం గా కలెక్టర్ తనిఖీ చేసి, పరిసరాలను, వంట గది ని, విద్యార్థుల గదులను పరిశీలించారు.ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని, తాజా కూరగాయలను, నాణ్యమైన వంట సరుకులను మాత్రమే వాడాలని సూచించారు.చలికాలం సందర్భంగా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లు, తహసీల్దార్ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

# బమ్మెర కవి మాన్యపు భుజేందర్‌కు ఘన సన్మానం

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08(నమస్తే ఉదయం): సూర్యాపేట పట్టణంలో అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాహితీ వసంతోత్సవం 159వ జాతీయ శతాధికా కవి సమ్మేళనం శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీశ్రీ కళావేదిక వారి ఆహ్వానం మేరకు జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన సామాజిక కవి, శ్రీ పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ జాతీయస్థాయి కవి సమ్మేళనంలో పాల్గొని నవ సమాజ నిర్మాణానికై నే వెలుగు రేఖనై పల్లవిస్తాను! అనే శీర్షికతో కవిత గానం చేయగా ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక నిర్వాహకులు భుజేందర్ ను శాలువా,పూలదండ, తలపాగా తో ఘనంగా సన్మానించి జ్ఞాపిక ,ప్రశంసా పత్రమును అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భుజేందర్ ను పలువురు సాహితీ పెద్దలు, జనగామ జిల్లా కవులు కళాకారులు, బమ్మెర గ్రామ ప్రజలు, అభిమానులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ సీఈవో కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి టీ పార్థసారథి, శ్రీహరికోటి, సూర్యాపేట జిల్లా శ్రీ శ్రీ కళావేదిక ప్రధాన కార్యదర్శి మాడుగుల జార్జ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ , మహిళా ప్రధాన కార్యదర్శి నల్లగొండ జ్వాల, కార్యదర్శి శివరాత్రి వెంకన్న, విశ్రాంత ఎమ్మార్వో అరుణ్ జ్యోతి, జిల్లా కన్వీనర్ అమీర్ ఖాన్, వనం మంజు భార్గవి, జిల్లా కార్యవర్గ సభ్యులు, రెండు తెలుగు రాష్ట్రాల కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

### బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ



బుద్వేల్, డిసెంబరు 8 (నమస్తే ఉదయం) : పార్లమెంటు లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని తెలం గాణ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ వేముల రామక్రిష్ణ డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన కళాశాలల విద్యార్థులు, ఉద్యోగులు సోమవారం నల్ల కండువాలతో నిరసన చేపట్టారు. బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తు ఆత్మ బలిదానం చేసుకున్న సాయి ఈశ్వర్ చారి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వారి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10,735 గ్రామ పంచాయతీలలో కేవలం 2,176 బీసీ రిజర్వేషన్లు కల్పించారని, ఇది అన్యాయం కాదా అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు కావస్తున్నప్పటికి బీసీ లు వార్డు మెంబర్లు, సర్పంచులు గా కూడా కావద్దా అని ప్రశ్నించారు. అందుకే బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని, దానికి అన్ని పార్టీలు మద్దతు తెలుపాలని వేముల రామక్రిష్ణ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు బిక్షపతి, దశరథ, కృష్ణ, సంతోష్, జనారన్, నాగరాణి, రజనీకాంత్, లోకేశ్, శివరాం, కవి రాజు, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ నిపుణులు, యువ పారిశ్రామిక వేత్తలకు ఎ ఐడియా ద్వారా నార్మ్ అందిస్తున్న సేవలు గొప్పవి



నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్మెంట్ ఎ ఐడియా సెంటర్ ను సందర్శించిన బ్యాంక్ ఆఫ్ ఇండియా స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ మిట్టల్

బుద్వేల్, డిసెంబరు 8 (నమస్తే ఉదయం): బ్యాంకు ఆఫ్ ఇండియా స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ మిట్టల్ సోమవారం రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) ఎ ఐడీయా కేంద్రాన్ని సం దర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన నూతన ఆవిష్కరణలను అభివృద్ధి చేయడం, దేశంలోని రైతాంగానికి ఉపయోగపడే విధానాలను నార్మ్ ఎ ఐడియా ద్వారా ఏ విదం గా చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. నార్మ్ యాకింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, ఎ ఐడియా గురించి వివరించారు. ఏ ఐడియా సీఈవో డాక్టర్ రంజిత్ కుమార్ నార్మ్ ఎ ఐడీయా ద్వారా వ్యవసాయ రంగ నిపుణులకు అందిస్తున్న సేవలను బలోపేతం చేయడానికి బ్యాంకు ఆఫ్ ఇండియా స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ ముందుకు రావాడం సంతోషకరమన్నారు.

## భూపాల్ రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన

# కార్తీక్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి





శీలం భూపాల్ రెడ్డి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్,పలువురు ప్రముఖులు

రాజేంద్రనగర్,డిసెంబర్08(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ కి చెందిన శీలం భూపాల్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమం సోమవారం సియారా ఫంక్షన్ హాల్లో నిర్వహించారు జరిగింది. భూపాల్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... భూపాల్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేశారని కొనియాడారు. రాజకీయంగా తటస్థంగా ఉంటూనే ప్రజల



సమస్యల పరిష్కారానికి నిరంతర శ్రమజీవిలా పని చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, బిజెపి ఇన్చార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భూపాల్ రెడ్డి అందరితో ఆత్మీయంగా ఉండేవాడని గుర్తు చేశారు.ఆకస్మికంగా మృతి చెందడం బాధ కలిగించిందని తెలిపారు.గగన్ పహాడ్ బస్తీలో ఏదైనా సమస్య అంటే నిత్యం పోలు చేసి చేయించుకున్నంత వరకు వదిలేవాడు కాదని,ప్రజల కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి శీలం భూపాల్ రెడ్డి అని కొనియాడారు.ఆయన అకాల మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.దివంగత శీలం భూపాల్ రెడ్డి కుమారులు శీలం వెంకటరెడ్డి,శీలం తిరుపతిరెడ్డి,శీలం సుధాకర్ రెడ్డిలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ దశదినకర్మలో జల్ పల్లి మాజీ సర్పంచ్ సూరెడ్డి కృష్ణారెడ్డి, సూరెడ్డి కర్ణాకర్ రెడ్డి,సూరెడ్డి సాయిరెడ్డి,శీలం జగన్మోహన్ రెడ్డి,ధనంజయరెడ్డి,పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి,ఔరాడి రమేష్, వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



## మినీ మేడారం
## సమ్మక్క- సారలమ్మ దేవస్థాన కమిటీ కొత్త అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్

కూకట్ పల్లి, డిసెంబర్ 8 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లోని శ్రీ మినీ మేడారం సమ్మక్క%-%సారలమ్మ దేవస్థాన కమిటీ నూతన అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆకుల వెంకటస్వామి, ప్రధాన అర్చకులు ప్రకాశ్ రావు, వెంకటేష్, ప్రభాకర్ చైర్మన్, భూపాల్ రెడ్డి వైస్ చైర్మన్, రాజి రెడ్డి, పర్వతాలు యాదవ్, శ్రీహరి యాదవ్, మురళీకృష్ణ పటేల్, గోవర్ధన చారి, సాయికుమార్ పటేల్, మాజీ అధ్యక్షులు శ్రీధర్ పటేల్, బాలు యాదవ్, నర్సింగరావు పటేల్, శ్రీలత పటేల్, అజ్జు, శ్రీకాంత్ యాదవ్, రాజా మీసా, గుండ్లకొండ బాలు, కిరణ్, రాజేష్, సుధాకర్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అల్లం రమేష్ యాదవ్ దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా?




ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్దరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

## ఇండిగో సంక్షోభం నేపథ్యం

### టిక్కెట్ ధరలపై కేంద్రం అజమాయిషీ

### అమల్లోకి తీసుకు వచ్చినట్లు ఎయిర్ ఇండియా ప్రకటన

'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించిన టికెట్ రేట్ల పరిమితిని ఎయిర్ ఇండియా సోమవారం నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఇది ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. డిసెంబర్ 6వ తేదీన పౌర విమానయాన మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలుచేసే క్రమంలో ఎకానమీ క్లాస్ టికెట్ల బేస్ ధరల పరిమితిని అమలుచేస్తున్నాం. మా రిజర్వేషన్ వ్యవస్థలో కొత్త ధరలు అమల్లోకి తీసుకొచ్చాం. ధర పరిమితి అమలును ఎయిర్ ఇండియా కొనసాగిస్తుంది. వచ్చే మరికొన్ని గంటల్లో ఇది పూర్తిగా ప్రభావం చూపిస్తుంది. ఇక థర్డ్‌పార్టీ బుకింగ్స్ వ్యవస్థల్లో ఇబ్బందులు లేకుండా స్థిరంగా కొనసాగించేందుకు దీనిని దశల వారీగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ మార్పులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఎయిర్‌ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధారించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తాం అని ఎక్స్‌లో పెట్టిన పోస్టులో వెల్లడించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన ఎఫ్‌డీటీఎల్ నిబంధన అమల్లో ఇండిగో విఫలమైంది. దీంతో వందల సంఖ్యలో విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ పోర్టుల్లో భారీ సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తీవ్ర సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. గత ఆరు రోజులుగా ఈ సంస్థకు చెందిన వందలాది విమానాలు రద్దు, ఆలస్యం అవుతున్నాయి. ఏడో రోజైన సోమవారం ఉదయం కూడా 400 విమానాలు రద్దయ్యాయి. ఇండిగో సంక్షోభం దేశీయ విమాన ప్రయాణ ఛార్జీలపై ప్రభావం పడింది. పలు ఎయిర్‌లైన్స్ టికెట్ రేట్లను భారీగా పెంచిన విషయం తెలిసిందే. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం టికెట్ ధరలపై పరిమితి విధించింది. ఈ మేరకు ఈనెల 6వ తేదీన మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ ఆదేశాలకు అనుగుణంగా దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా (ంతిస ఎనిటతిజీ) చర్యలు చేపట్టింది. టికెట్ రేట్లపై కేంద్రం విధించిన పరిమితిని నేటి నుంచి అమల్లోకి తెచ్చింది. ఈ పరిమితి ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని తెలిపింది. ఈ మేరకు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎయిర్ ఇండియా 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఈ మార్పుల వేళ ఎవరైనా ఎయిర్ ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధరించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తామని స్పష్టం చేసింది. ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం దృష్ట్యా డిసెంబర్ 6న విమాన టికెట్ల ధరలను పౌర విమానయాన శాఖ క్రమబద్ధీ కరించింది. ఈమేరకు ఆయా ఎయిర్‌లైన్స్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఎయిర్ ఇండియా తాజాగా చర్యలు చేపట్టింది. ఇండిగో సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని విమానయాన సంస్థలు టికెట్ ఛార్జీలను పెంచుతుండటంపై కేంద్రం స్పందించింది. విమాన చార్జీలపై పరిమితులను విధించింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733